
శుభోదయం
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 195 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | మంగళవారం 7 అక్టోబర్ 2025

# విదేశీ విద్యకు పావలా వడ్డీకే రుణం

- సీఎం చంద్రబాబు ఆదేశం
- ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశాలు
- 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు
- మరోవైపు బీసీ విద్యార్థులకు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం



**అమరావతి:**
విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అదేవిధంగా దేశంలో ఐఐటీ, ఐఐఎం, నీట్ వంటి ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింపజేయాలని సూచించారు. ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకు రుణాలు ఇవ్వడంతో పాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని సీఎం చెప్పారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామన్నారు. మరోవైపు బీసీ విద్యార్థులకు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో - మిగతా3లో




## నవంబర్ 6 నుంచి బిహార్‌లో ఎన్నికలు

- రెండు విడతల్లో పోలింగ్
- బిహార్‌లో మొత్తం 243 శాసనసభ స్థానాలు
- ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది.
- నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్
- నవంబర్ 14న ఓట్ల లెక్కింపు



## నేవీ అమ్ములపొదిలో మరో అస్త్రం

- సాగర జలాల్లోకి యుద్ధ నౌక 'ఆంద్రోత్'
- 'యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్' 'ఆంద్రోత్' జలప్రవేశం
- భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో ఇది మరో మైలురాయిగా నిలిచింది



## ఉద్యోగులను నడిరోడ్డుపై నిలబెడతారా బాబూ?

- "చంద్రబాబూ.. ఎన్నికలకు ముందు మీరు ఉద్యోగస్తులకు ఇచ్చిన హామీలు ఏమిటి?
- ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటి? తీపి తీపి మాటలతో అరచేతిలో వారికి వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేస్తారా?. నడిరోడ్డుమీద నిలబెడతారా?
- ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చింది?"
- న్యాయంగా, ధర్మంగా వారికి పెరగాల్సిన జీతాలను కావాలనే ఆపుతున్నారు
- ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్స్ పేమెంట్స్‌ను పెంచుతామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చారు
- ఇప్పుడు దానిగురించి ప్రస్తావించడంలేదు
- ఇప్పటిదాకా ఇవ్వాల్సిన 4డీఏలు మొత్తం పెండింగ్.
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



## కర్ణాటక గుహలో మగ్గిన చిన్నారులు

- తండ్రినని చెప్పుకున్న వ్యక్తిపై సుప్రీం కోర్టు ఆగ్రహం
- కర్ణాటక గుహలో పోలీసులకు చిక్కిన రష్యన్ మహిళ
- నీనా కుటీనా అనే రష్యా మహిళ తన ఇద్దరు పిల్లలతో గోకర్ణలోని రామతీర్థ గుహల్లో రహస్యంగా జీవిస్తూ జులై 11న పోలీసులకు చిక్కింది

## బీహార్ ఎన్నికల్లో 'ఆప్'



తొలి జాబితా ప్రకటించిన కేజ్రీవాల్

11 మంది అభ్యర్థుల తొలి జాబితాను విడుదల

## కల్తీ మద్యంపై విమర్శించే అర్హత జగన్‌కి ఎక్కడుంది?

- కల్తీ మద్యం తయారీదారులను పట్టుకున్నదే తమ ప్రభుత్వం
- నిందితుల్లో ఇద్దరు తెదేపా నేతలుంటే వారిని సస్పెండ్ చేశాం
- ఐదేళ్లలో మీరేం చేశారో మరిచిపోయి విమర్శలు చేయొద్దు
- జే బ్రాండ్స్‌తో వేలాదిమంది ప్రాణాలను తీశారంటూ ఆగ్రహం



**అమరావతి**
కల్తీ మద్యంపై విమర్శించే అర్హత వైకాపా అధినేత జగన్‌కు ఎక్కడుందని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. కల్తీ మద్యం తయారీదారులను పట్టుకున్నదే తమ ప్రభుత్వం అని చెప్పారు. నిందితుల్లో ఇద్దరు తెదేపా నేతలుంటే వారిని సస్పెండ్ చేశామని తెలిపారు. ఐదేళ్లలో మీరేం చేశారో మరిచిపోయి విమర్శలు చేయొద్దని వైకాపా నేతలకు సూచించారు. జే బ్రాండ్స్‌తో వేలాదిమంది ప్రాణాలను తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన లోకేశ్.. కల్తీ మద్యం వల్ల చనిపోతే నిందితులను కాపాడేందుకు యత్నించారని ధ్వజమెత్తారు. కల్తీ మద్యం బాధితుల పట్ల జోగి రమేశ్ అహంకారంగా ప్రవర్తించారన్నారు.






## వరదలకు మానవ నిర్మిత విపత్తే కారణం

- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ
- దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ఎటువంటి సమన్వయం లేకుండా రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడమే ఈ పరిస్థితికి కారణమని
- డబ్బుతో ప్రాణ నష్టాన్ని పూడ్చలేం
- అయితే ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది

## రాష్ట్రవ్యాప్తంగా పర్యటనకు జనసేనాని

- ఏపీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలకు సిద్ధమైన పవన్ కల్యాణ్..
- పార్వతీపురం జిల్లా కురుపాంలో ముందుగా పవన్ కల్యాణ్ పర్యటిస్తున్నారు.
- ఇటీవల అక్కడి గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యారు.
- దీంతో ఆ పాఠశాల పరిస్థితులను పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించనున్నారు
- ఈ నెలలోనే అన్ని జిల్లాల్లో పర్యటించాలని భావిస్తున్న జనసేన



**అమరావతి:**
ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలకు సిద్ధమయ్యారు. ఈ నెలలోనే అన్ని జిల్లాల్లో పర్యటించాలని భావిస్తున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ షెడ్యూల్‌ను రూపొందిస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి పవన్ కల్యాణ్ పర్యటన ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. పార్వతీపురం జిల్లా కురుపాంలో ముందుగా పవన్ కల్యాణ్ పర్యటిస్తున్నారు. ఇటీవల అక్కడి గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యారు. దీంతో ఆ పాఠశాల పరిస్థితులను పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించనున్నారు. ఆ తర్వాత పిఠాపురం, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వరుస పర్యటనలు చేయనున్నట్లు సమాచారం. అలాగే రాజోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొననున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ త్వరలోనే ఖరారు కానుంది.

# నవంబర్ 6 నుంచి బిహార్‌లో ఎన్నికలు

**దిల్లీ:** బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. బిహార్‌లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.




**ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు ఉంటే..**

బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు "ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం" అని తెలిపారు.

ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే ప్రక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు.

**8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు..**

ఏడు రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లోని అంతా, ఝార?ండ్‌లోని ఘట్‌శిలా, తెలంగాణలోని జూబ్లీహిల్స్, పంజాబ్‌లోని తర్న్‌తారన్, మిజోరంలోని దంపా, ఒడిశాలోని నౌపాధాతోపాటు జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోని బడ్గామ్, నగ్రోటా స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయని ఈసీ వెల్లడించింది.

# కర్ణాటక గుహలో మగ్గిన చిన్నారులు

**ఇంటర్నెట్ డెస్క్:** కర్ణాటకలోని ఓ గుహలో పోలీసులకు చిక్కిన రష్యన్ మహిళ, ఆమె పిల్లలను స్వదేశానికి తరలించొద్దంటూ చిన్నారుల తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారులు, తమ తల్లితో గుహలో తలదాచుకుంటుంటే మీరు గోవాలో ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. మిమ్మల్ని కూడా ఎందుకు దేశం నుంచి పంపించకూడదో చెప్పాలంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషన్‌కు వెనక్కు తీసుకోవాలని తేల్చి చెప్పింది నీనా కుటీనా అనే రష్యా మహిళ తన ఇద్దరు పిల్లలతో గోకర్ణలోని రామతీర్థ గుహల్లో రహస్యంగా జీవిస్తూ జులై 11న పోలీసులకు చిక్కింది. రెండు నెలలుగా ఆమె గుహలోనే తలదాచుకుంటోందని పోలీసులు తెలిపారు. వారి వద్ద సరైన పత్రాలు ఏవీ లేవని అన్నారు. ప్రస్తుతం వారు పోలీసుల సంరక్షణలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రష్యా కాన్సులేట్ వారికి ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్స్‌ను కూడా జారీ చేసింది. ఈ క్రమంలోనే ఇజ్రాయెలీ జాతీయుడు డ్రోర్ ష్లోమో గోల్డ్‌స్టీన్ అనే వ్యక్తి ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టును



ఆశ్రయించారు. తాను ఆ చిన్నారుల తండ్రినని తెలిపాడు. బిడ్డలను రష్యాకు తరలించకుండా కేంద్రానికి మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టును అభ్యర్థించారు. ఏడాది క్రితమే ఆయన తన బిడ్డలు కనిపించట్లేదంటూ గోవాలోని పానాజీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది. రష్యన్ మహిళ, ఆమె పిల్లలను కేంద్ర ప్రభుత్వం స్వదేశానికి తరలించొచ్చని తెలిపింది. ఇంతకాలం వారు గుహలో ఎందుకున్నారనే ప్రశ్నకు గోల్డ్‌స్టీన్ సంతృప్తికర సమాధానం ఇవ్వలేకపోయారని పేర్కొంది. తాను రష్యాకు వీలైనంత త్వరగా వెళ్లిపోయేందుకు నీనా కూడా సంసిద్ధత వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ గోల్డ్‌స్టీన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా కోర్టు మళ్లీ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అసలు ఇలా కోరేందుకు మీకున్న హక్కు ఏమిటి? మీరు ఎవరు? మీరు ఆ బిడ్డలకు తండ్రి అనేందుకు అధికారిక డాక్యుమెంట్ ఉంటే చూపించండి. అసలు మిమ్మల్ని దేశం విడిచి వెళ్లాలని మేమెందుకు ఆదేశించవద్దో ముందు చెప్పండి' అని న్యాయస్థానం ఆగ్రహించింది. పిల్లలు గుహలో ఉంటే మీరు గోవాలో ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. 'ఎవరు పడితే వారు ఇక్కడికి వచ్చి ఉండిపోతున్నారు. ఇలాంటి వారికి భారత్ స్వర్గ ధామంగా మారిపోయింది' అని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. పిటిషన్‌ను ఉపసంహరించుకోమని గోల్డ్‌స్టీన్‌కు స్పష్టం చేసింది.

# వరదలకు మానవ నిర్మిత విపత్తే కారణం


**కోల్‌కతా:** రాష్ట్రంలో సంభవించిన వరదలకు, ముఖ్యంగా ఉత్తర బెంగాల్‌లో తలెత్తిన దుర్భర పరిస్థితులకు దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) కారణమంటూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వరదలను ఆమె మానవ నిర్మిత విపత్తుగా అభివర్ణించారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ఎటువంటి సమన్వయం లేకుండా రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడమే ఈ పరిస్థితికి కారణమని మమతా ఆరోపించారు. శనివారం నుంచి నమోదవుతున్న రికార్డు స్థాయి వర్షపాతం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న డార్జిలింగ్, చుట్టుపక్కల ప్రాంతాలలో డీవీసీ చేపట్టిన చర్యలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేశాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలు, కొండచరియలు విరిగిపడిన కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రూ. ఐదు లక్షల పరిహారం, ఒకరికి హోమ్‌గార్డ్ ఉద్యోగం ప్రకటించారు. డబ్బుతో ప్రాణ నష్టాన్ని పూడ్చలేమని, అయితే ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని ఆమె తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు బాగ్డోగ్రాకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో



విలేకరులతో మాట్లాడిన మమతా బెనర్జీ డీవీసీపై పలు ఆరోపణలు చేశారు. జార?ండ్‌ను వరదల నుంచి రక్షించేందుకు డీవీసీ మైథాన్,పాంచెట్ రిజర్వాయర్ల నుంచి ఇష్టం వచ్చినట్లుగా నీటిని విడుదల చేసిందని, ఇది దిగువ ప్రాంతమైన బెంగాల్‌లో పరిస్థితిని మరింత దారుణంగా మార్చిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. కేవలం 12 గంటల్లో 300 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని. దీని కారణంగా హైవేలు, వంతెనలు, ఇళ్లు ధ్వంసమయ్యాయన్నారు. కాగా డార్జిలింగ్‌లోని మిరిక్, సుఖియాపోఖ్రి, జోరెబంగ్లో, అలాగే జల్‌పాయ్‌గురి జిల్లాలోని నాగర్‌కట వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్నాయని వార్తా సంస్థ పీటీఐ తెలిపింది. ఇప్పటివరకు ఉత్తర బెంగాల్ వరదలలో 23 మంది మృతి చెందారని మమత తెలిపారు. డార్జిలింగ్, మిరిక్, కాలింపాంగ్‌లలో 18 మంది, నాగర్‌కటలో ఐదుగురు మృతి చెందారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు. కాగా వరద ప్రభావిత జిల్లాల్లో చిక్కుకుపోయిన పర్యాటకులను తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం 45 బస్సులను ఏర్పాటు చేసింది. ఇప్పటికే దాదాపు 500 మంది పర్యాటకులను తరలించామని, మరో 250 మందికి సిలిగురిలో వసతి కల్పిస్తామని సీఎం తెలిపారు. డైమండ్ హార్బర్ నుండి తప్పిపోయిన ఒక వ్యక్తి మినహా మిగిలిన పర్యాటకులందరినీ రక్షించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. చిక్కుకుపోయిన పర్యాటకుల నుంచి డబ్బులు వసూలు చేయవద్దని, గదులు ఖాళీ చేయమని ఒత్తిడి చేయవద్దని హోటళ్లను ప్రభుత్వం ఆదేశించింది. ఆ ఖర్చులను తామే భరిస్తామని ప్రభుత్వం హామీనిచ్చింది.

# శబరిమల 'స్వర్ణ కుంభకోణం': సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం

**కొచ్చి:** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ బంగారు తాపడం పనుల్లో జరిగిన భారీ అక్రమాలపై కేరళ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ఏర్పాటు చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఆలయ ద్వారపాలకుల విగ్రహాల బంగారు తాపడంలో బంగారం బరువు తగ్గడం, ఆభరణాల నిర్వహణలో జరిగిన అక్రమాలపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'స్వర్ణ కుంభకోణం'పై ఏర్పాటైన సిట్‌కు కేరళ పోలీస్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) హెచ్ వెంకటేష్ నేతృత్వం వహిస్తారు. ఈ కుంభకోణంలో అవినీతి పాల్పడింది కేవలం ఉన్నికృష్ణన్ పొట్టి మాత్రమే కాదని, దేవాలయ ఆస్తులను నిర్వహించే దేవస్వం బోర్డు అధికారుల ప్రమేయం కూడా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) కింద శిక్షార్హమైన పలు నేరాలు జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని కోర్టు పేర్కొంది. సిట్ ఈ కుంభకోణంపై అత్యంత నిజాయితీతో, గోప్యంగా దర్యాప్తు నిర్వహించాలని, అసలు దోషులను బయటికి తీసుకురావాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వివాదానికి బలం చేకూర్చే ఒక కీలక అంశాన్ని హైకోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. 2019 డిసెంబర్ 9న ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) అధ్యక్షుడికి పంపిన ఒక ఈ మెయిల్‌ను కోర్టు పరిశీలించింది. శబరిమల గర్భగుడి, ద్వారపాలకుల విగ్రహాల బంగారు పనులు పూర్తయిన తర్వాత తన వద్ద కొంత అదనపు బంగారు పలకలు మిగిలాయని పొట్టి ఆ ఈ మెయిల్‌లో పేర్కొన్నారు. ఆ అదనపు బంగారాన్ని ఒక పేద అమ్మాయి పెళ్లి కోసం వినియోగించడంపై దానిలో



అభిప్రాయం కోరారు. ఈ ఈ మెయిల్ చూస్తుంటే పొట్టి వద్ద మిగులు బంగారం ఉన్నట్లు స్పష్టమవుతోందని, అందుకే ఈ అంశంపై పూర్తి స్థాయి దర్యాప్తు అవసరమని కోర్టు పేర్కొంది. ఆలయ పవిత్రతను కాపాడేందుకు దేవాలయ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు సిట్ దర్యాప్తు కీలకంగా మారనుంది.

## బీహార్ ఎన్నికల్లో 'ఆప్'..



**పట్నా:** బీహార్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ సోమవారం నాడు బీహార్ ఎన్నికల్లో పోటీచేసే 11 మంది అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. బీహార్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు 'ఆప్' గత జూలైలో ప్రకటించింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆ పార్టీ ఇండియా కూటమిలో భాగమైనప్పటికీ, బీహార్ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. 'ఆప్' సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ కూడా బీహార్ ఎన్నికల్లో పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ధృవీకరించారు. బీహార్ ఎన్నికల్లో పోటీచేయబోయే 11 మంది అభ్యర్థుల జాబితా..

డాక్టర్ మీరా సింగ్ – బెగుసరాయ్ (బెగుసరాయ్)
యోగి చౌపాల్ – కుశేశ్వరస్థాన్ (దర్భంగా)
అమిత్ కుమార్ సింగ్ – తారయ్య (సరణ్)
భాను భారతీయ – కస్బా (పూర్ణియ)
శుభదా యాదవ్ – బేనిపట్టి (మధుబని)
అరుణ్ కుమార్ రజక్ – ఫుల్వారీ షరీఫ్ (పట్నా)
డాక్టర్ పంకజ్ కుమార్ – బంకీపూర్ (పట్నా)
అష్రఫ్ ఆలం – కిషన్‌గంజ్ (కిషన్‌గంజ్)
అఖిలేష్ నారాయణ్ ఠాకూర్ – పరిహార్ (సీతామర్హి)
అశోక్ కుమార్ సింగ్ – గోవింద్‌గంజ్ (మోతిహారి)
మాజీ కెప్టెన్ ధరమ్‌రాజ్ సింగ్ – బక్సర్ (బక్సర్)

2020 బీహార్ ఎన్నికల ఫలితాలు ఇలా..

మునుపటి(2020) బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. మొదటి దశ అక్టోబర్ 28, రెండవ దశ నవంబర్ 3, మూడవ దశ నవంబర్ 7. ఫలితాలు నవంబర్ 10 న ప్రకటించారు. భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) వెల్లడించిన వివరాల ప్రకారం, 2020 బీహార్ ఎన్నికల్లో ?మొత్తం పోలింగ్ శాతం 57.05గా ఉంది. మొదటి దశలో 55.68 శాతం, రెండవ దశలో 55.70 శాతం మూడవ దశలో 59.94 శాతం నమోదయ్యాయి. నాటి బీహార్ ఎన్నికల్లో అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) 125 సీట్లను గెలుచుకుని విజయం సాధించింది. రాష్ట్రీయ జనతాదళ్ నేతృత్వంలోని మహా కూటమి 110 అసెంబ్లీ నియోజకవర్గాలను గెలుచుకుంది.

## నేవీ అమ్ములపొదిలో మరో అస్త్రం



తీర ప్రాంతానికి చేరువలోని సాగరజలాల్లో శత్రు జలాంతర్గాముల ఉనికిని పట్టేసే యుద్ధనౌక 'అంద్రోత్' భారత నౌకాదళంలో చేరింది. విశాఖ నేవల్ డాక్‌యార్డ్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో రెండో 'యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్' 'ఆంద్రోత్' జలప్రవేశం చేసింది. నేవీ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధర్కర్ ఆధ్వర్యంలో దీన్ని కమిషనింగ్ చేశారు. భారత నౌకాదళం స్వదేశీకరణ ప్రయత్నాల్లో ఇది మరో మైలురాయిగా నిలిచింది. కోల్‌కతాలోని ప్రభుత్వరంగ నౌకా నిర్మాణ సంస్థ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) దీన్ని రూపొందించింది. ఈ శ్రేణిలో ఇది రెండో యుద్ధనౌక. మొదటిది ఐఎన్ఎస్ అర్నాలా. అది జూన్ 18న లాంఛనంగా భారత నౌకాదళంలో చేరింది. లక్షదీవుల్లోని అంద్రోత్ అనే దీవి పేరును రెండో యుద్ధనౌకకు ఖరారు చేశారు. ఆంద్రోత్ యుద్ధ నౌకలో దేశీయంగా రూపొందించిన 30 ఎంఎం సర్ఫేస్ గన్ ఉంది. లోతు తక్కువగా ఉన్న జలాల్లోని జలాంతర్గాములను వేటాడే 16 అధునాతన నౌకలకు నేవీ ఆర్డర్ పెట్టింది. ఇందులో ఎనిమిదింటిని జీఆర్ఎస్ఈ ఉత్పత్తి చేస్తోంది. తీర ప్రాంతానికి చేరువలోని జలాలపై నిఘా వేసే సామర్థ్యం వీటికి ఉంది. విమానాలతో సమన్వయం చేసుకుంటూ శత్రు జలాంతర్గాములను వేటాడగలవు. అధునాతన పోరాట నిర్వహణ వ్యవస్థలు వీటి సొంతం. ఈ యుద్ధనౌకల్లో తేలికపాటి టోర్పిడోలు, జలాంతర్గామి విధ్వంసక రాకెట్లు ఉన్నాయి.

## ఫ్రాన్స్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం.. పదవి చేపట్టిన నెలరోజులకే ప్రధాని సెబాస్టియన్ రాజీనామా



ఫ్రాన్స్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. ఫ్రాన్స్ నూతన ప్రధాని సెబాస్టియన్ లెకోర్నూ తాజాగా రాజీనామా చేశారు. పదవి చేపట్టిన నెల రోజుల్లోనే అధికారం నుంచి ఆయన దిగిపోయారు గత నెల జాతీయ అసెంబ్లీలో జరిగిన విశ్వాస పరీక్షలో ప్రధాని ఫ్రాంకోయిస్ బేరౌ ఓడిపోవడంతో.. సెబాస్టియన్‌ను తదుపరి ప్రధానిగా అధ్యక్షుడు ఎమ్మాన్యువల్ మాక్రన్ నియమించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత సెబాస్టియన్ ప్రధాని బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాజకీయ పార్టీలతో వారాల తరబడి సంప్రదింపులు జరిపిన అనంతరం ఆదివారం తన మంత్రివర్గాన్ని కూడా నియమించారు. నేడు మంత్రివర్గం తొలి సమావేశం కూడా నిర్వహించనుంది. మంత్రివర్గాన్ని నియమించిన గంటల వ్యవధిలోనే ప్రధాని సెబాస్టియన్ రాజీనామా చేయడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఆయన రాజీనామాను అధ్యక్షుడు మాక్రన్ ఆమోదించినట్లు తెలుస్తోంది. కాగా, గత రెండేళ్లలో ఫ్రాన్స్‌లో రెండుసార్లు తాత్కాలిక ప్రభుత్వం నడిచింది. ఫ్రాన్స్ పార్లమెంట్‌లో ప్రధాని విషయంలో భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ప్రధాని నియామకం మాక్రన్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతం ఆయన వద్ద రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. కొత్త ప్రధానిని నియమించడం లేదా జాతీయ అసెంబ్లీని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించడమే. గత రెండేళ్ల నుంచి ఇదే సమస్య వస్తున్నా.. ఎన్నికలు నిర్వహించేందుకు మాత్రం దేశాధ్యక్షుడు మొగ్గు చూపలేదు. ఒకవేళ ఈసారి ఎన్నికలకు వెళ్తే, ప్రభుత్వాన్ని రద్దు చేసిన 29 నుంచి 49 రోజుల మధ్య ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అత్యధిక సీట్లు గెలిచిన పార్టీ నుంచి ప్రధాని వ్యక్తిని అధ్యక్షుడు నియమిస్తారు.

# దేవుడు భూమి వేలం వేస్తామంటే ఊరుకునేది లేదు

- నేదురుమల్లి

వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా వాకాడు మండలం సోమవారం వాకాడు లో నాగేశ్వర స్వామి, అలాగానంద స్వామి, కోదండరాం స్వామి వార్ల భూమిని ఈరోజు వేలంపాట వేస్తామని వారం రోజుల నుంచి ఈ పాంప్లెట్ ద్వారా ప్రజలకు తెలియజేశామని చెప్తున్నారు.మాకు తెలిసి రికార్డులు ప్రకారం 90 ఎకరాల పైన దేవుడు భూమి ఉంది అని చెప్పారు. గత ప్రభుత్వంలో నికరంగా దేవుడు భూమి ఎంత ఉంది తెలుసుకోవాలి అనే ఉద్దేశంతో సర్వే చేయించి రికార్డులోకి ఎక్కించి ఆ భూమిని వేలం పాట వేయించి పాడుకున్న ప్రజలు ఫీజు రూపంలో దేవాలయానికి ఇస్తారని ఇచ్చిన ఫీజుతో దేవాలయాల అభివృద్ధికి ఉపయోగపడతాయని ఉద్దేశంతో ఇలా చేశామని చెప్పారు. 2014 –19 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వారి తరఫున పోరాడి ఎవరు అయితే సాగు చేస్తున్నారో వారి కి లీజు పెంచి వారికి ఇవ్వడం జరిగిందని అన్నారు. కానీ ఈ కూటమి ప్రభుత్వం మరొకసారి దేవుడు భూమి వేలం వేసి ఆదాయం పెంచాలనుకుంటున్నారు మంచిదే వేలం వేయడానికి వచ్చిన అధికారురు వాకాడు లో మీ ఇష్టం వచ్చినట్టు దేవుడు భూమి వేలం వేస్తే ఒప్పుకునేదే లేదు అని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. వేలంపాటను పద్ధతి ప్రకారం వెయ్యాలని మీకు తెలియకపోతే ఈ శాఖ మంత్రిని ఎంతో అనుభవం ఉన్నవారు వారిని అడిగి తెలుసుకొని వేలం వెయ్యాలని చెప్పారు. దేవుడు భూమి 90 ఎకరాలు ఉంటే నోటీసులో ఇచ్చినది 24 ఎకరాలు మాత్రమే ఎందుకు ఇలా ఇచ్చారు కారణం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే స్థానిక ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. పూజారులకు ఇచ్చిన భూమిని కూడా తీసేసుకున్నారని చెప్తున్నారు. ఎందుకు తీసుకుంటున్నారు ఎందుకు ఇలా చేస్తున్నారు అనే దానిని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మా ఇష్టం వచ్చినట్టు చేస్తాం అంటే జరగదు ఏదైనా తెలియచేయాలంటే మొదట గ్రామ సభలు పెట్టి గ్రామ సభలో ఏదైనా చర్చించాలని చెప్పారు. వేలంపాటకు సంబంధించిన ఒక రూల్ ఉందని రూల్ ఏమిటంటే వేలంపాటను ఏ కారణం తెలపకుండానే వాయిదా గాని, రద్దు చేసే అధికారం కార్యనిర్వాహ అధికారికి ఉందని తెలిపారు. కానీ ఎందుకు వేలంపాట ఆగిపోయిందో ప్రజలకు తెలియజేయాలని అని చెప్పారు. మీరు రూల్ ప్రకారం చేయండి పద్ధతిని పాటించండి, గ్రామసభలు పెట్టండి పెద్దలు పాల్గొంటారు. లీజు తీసుకున్న భూమిలో సంవత్సరానికి ఎన్ని పంటలు వేయాలో రాయలేదు కానీ రెండో పంట గాని వేస్తే మొదటి పంటలో సగం ఇవ్వాలని రాసి ఉంది ఇది చాలామందికి తెలియదు అని చెప్పారు. ఇలాంటి విషయాలను పెద్ద అక్షరాలతో రాయాలని అందరికీ తెలియజేయాలని చెప్పారు. కానీ దీనిలో చిన్న అక్షరాలతో రాసి ఉన్నారు. ఇలాంటి సంఘటన వాకాడు లోనే కాదు పంట్రంగం కూడా 17 1/2 లక్షలు ఏమైనదో లెక్కలు తెలియడం లేదు అన్నారు. దీనికి ఎవరు బాధితులు అంటే అధికారులు కదా అని అన్నారు. ఇంత జరుగుతున్న కూడా ఈ కూటమి ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకున్నదని అన్నారు. మరొకసారి అధికారులకు తెలియజేస్తున్న వాకాడులో ఉన్న దేవాలయ భూమిని సర్వే చేసిన తర్వాత పద్ధతి ప్రకారం వేలం వెయ్యాలని చెప్పారు.

# నేవి ఆయుధ డిపో తక్షణమే నిలుపుదల చేయాలి





నేవి ఆయుధ డిపో వ్యతిరేక పోరాట కమిటీ

పోలవరం ప్రతినిధి (శుభోదయం న్యూస్):

సోమవారం ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గ్రామ పర్యటన సందర్భంగా బుట్టాయిగూడెం శివాలయం వద్ద నేవి ఆయుధ డిపో వ్యతిరేక పోరాట కమిటీ ఘనస్వాగతం పలికారు. వంకవారిగూడెం పంచాయతీలో ఐదు గ్రామాలకు నిర్మాణం చేస్తామన్న నేవి ఆయుధ డిపోను ఆ ప్రాంతం నుంచి తరలించాలని ఎస్టీ కమిషన్ సభ్యులకి విన్నవించడం జరిగిందన్నారు. మూడుసార్లు గ్రామ సభ తీర్మానాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ఈ డిపో వల్ల రెండు పంటలు పండే భూములు గిరిజనులు కోల్పోవాల్సి వస్తుందని, ఎటువంటి పంటలు పండని భూముల్లో ఈ ఆయుధ నేవి డిపో నిర్మాణం చేయాలని కోరారు. ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ సదరు విషయాలపై రేపు రివ్యూ సమావేశం జరుగుతుందని అక్కడ కూడా మీరు వచ్చి మీ ఇబ్బందులు తెలియజేస్తే అధికారులకు చెప్తామన్నారు. ఆయుధ డిపో ప్రజా వ్యతిరేకం ఉంటే నిర్మాణం చేయబోమని వారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సేకరిస్తున్న భూములు అత్యధికం ప్రజా అభిప్రాయం లేకుండా జరుగుతున్నాయని, పీసా గ్రామసభలు అనుమతులు లేకుండా ఈ భూ సేకరణ జరుగుతుందని, గిరిజనులో సాగులో ఉన్న భూమిని సేకరిస్తున్నారని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోని నేవి ఆయుధ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, వామ పక్షనాయకులు తెల్లం దుర్గారావు, తెల్లం రామకృష్ణ, పొట్ట వెంకటేశ్వరరావు, కారం ధారయ్య, తెల్లం శంకరుడు తదితరులు పాల్గొన్నారు

# అబద్దాలకు మెసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ

అడ్డగోలు హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును ప్రతి గడపకు తీసుకువేళ్తాం.

కాంగ్రెస్ మెసాలను ప్రజలకు వివరిస్తాం.

కాంగ్రెస్ మెసపూరిత పాలనకు విసిగిపోయునా ప్రజలు కేసీఆర్ పాలనను కోరుతున్నారు

మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్.



**గోదావరిఖని :** అబద్దాలకు మె?సాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కారని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. అదివారం స్థానిక తిలక్ డౌన్ విజయమ్మ నిలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదని దినిపై స్థానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమ యంలో దొంగ హామిలు ఇవ్వడ అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామిలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్దులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహనికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రె డెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార కర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపు చ్చారు. కాంగ్రెస్ పార్టీ మెసాలను విసిగిపోయున ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన ను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మె?సం చేసిన కాంగ్రెస్ పార్టీ కి రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెబుతారన్నారు. అనంతరం డివిజన్ లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులను అందించారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు చెలకలపల్లి శ్రీనివాస్ బోడ్డు రవీందర్ బోడ్డుపల్లి శ్రీనివాస్ ఇంజపురి నవీన్ కుమార్ మేతుకు దేవరాజ్ నారాయణదాసు మారుతి నీరటి శ్రీనివాస్ మేడి సదానందం దొమ్మేటి వాసు సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకటేష్ ఇరుగురాళ్ల శ్రావన్ కొడి రామకృష్ణ సారయ్య నాయక్ కోర్రీ ఓదేలు ముద్దసాని సంధ్యా రెడ్డి చింటూ కనకలక్ష్మి గుర్రం పద్మ రామరాజుతదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలభి షేకం

జీలుగుమిల్లి (శుభోదయం న్యూస్):



మండలంలోని కొనసాగుతున్న ఆటో డ్రైవర్ సేవా కార్యక్రమం సంబరాలు సోమవారం ఉదయం రాచన్నగూడెం గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ సోదరులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆటో సోదరులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు శ్రామిక కార్మిక అన్ని రంగాలకు చెందిన ప్రతి ఒక్కరికి కూడా ఫోటో ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలిచి వారి అభివృద్ధి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర అభివృద్ధితో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా ఫోటో ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో కృషి చేసి అండగా నిలుస్తుంది అన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి ప్రజలకు తెలియపరిచే కార్యక్రమం

దోర్నాల మండలం, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):





ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు హసనాబాద్ గ్రామంలో 214 బూతు నందు క్లస్టర్ 8 కో కన్వీనర్ పసుపు సైనికుడు ఈదర మల్లయ్య ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన జిఎస్టి మేలును ఒక్కరికి వివరించారు ఏడాది పాలనలో 80శాతం పైగా హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వందే సూపర్ జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ది చేకూరుతుందని ఇంటింటికి వెళ్లి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి వివరించటం జరిగింది మధ్య తరగతి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన దసరా కానుక ఇది అని అన్నారు జీఎస్టీ తగ్గింపును స్వాగతిస్తూ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు

## పట్టపగలే వృద్ధురాలిని బురిడీ కొట్టించిన దొంగలు

**వెలిజర్లలో ఘటన**

**వెంటనే గాలింపు చేపట్టిన స్థానికులు**

**ఇద్దరు దొంగలను దొరికించుకుని దేహశుద్ధి**

**షాద్ నగర్ పోలీసులకు అప్పగింత**

**హైదరాబాద్ :** పట్టపగలే ఓ గ్రామంలో వృద్ధ మహిళలను నమ్మించి బంగారు ఆభరణాలను తళ తళ మెరిసేలా చేస్తామని చెప్పి ఆ తర్వాత బంగారు నగను కాజేసిన ఇద్దరు దొంగలను గ్రామస్తులు అత్యంత చాకచక్యంగా పట్టుకొని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.వెలిజెర్ల గ్రామానికి చెందిన వృద్ధ మహిళ బ్యాగరి చిన్నమ్మ ఇంటి వద్దకు ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చారు.బంగారు నగలను మెరిసేలా కడిగి ఇస్తామని చెప్పడంతో సదరు వృద్ధురాలు వారి నమ్మి వెండి కడియాలు ఇచ్చింది. వాటిని బాగా శుభ్రం చేసి మెరిసేలా చేశారు. ఆ తరువాత మెడలో ఉన్న తులంన్నర బంగారు గుండ్ల హారం కూడా మెరిసేలా చేస్తామని చెప్పడంతో వృద్ధురాలు చెన్నమ్మ నమ్మింది. అంతలోని ఇంట్లో స్టవ్ పై నీళ్ళు పోసి పసుపు వేసి అందులో నగలు వేసినట్లు నటించారు. తెల్లగా అయిందని వాటిని టిఫిన్ బాక్స్ లో పెట్టామని వృద్ధురాలికి చెప్పారు. అంతలోనే వృద్ధురాలికి మైకం వచ్చేలా చేశారు. మహిళ మత్తు నుండి కోలుకొని ఆ తరువాత స్థానికులకు తన నగ గురించి చెప్పడంతో గ్రామస్తులు అప్పటికప్పుడు అప్రమత్తమై కొత్తవారు గ్రామాల్లోకి ఎవరు వచ్చారు అని వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో టీ పాయింట్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తరసపడ్డారు వారి వద్ద తెల్లని కొన్ని పౌడర్లు ఇతర వస్తువులు కనిపించాయి. గ్రామస్తులు అనుమానంతో వారిని గ్రామపంచాయతీ వద్దకు తీసుకువచ్చి నిర్బంధించారు. ఆ తర్వాత దే శుద్ధి చేయడంతో దొంగలు ఒప్పుకొని నగ తామే కాజేసినట్లు ఒప్పుకున్నారు. నగలు తీసుకెళ్లి ఓ ప్రాంతంలో దాచి పెట్టారు. చివరకు ఆ బంగారు వస్తువులు చేజెక్కించుకున్న గ్రామస్తులు వెంటనే షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలను చిత్తశుద్ధి చేసి పోలీసులకు అప్పచెప్పారు. ఈ సంఘటనతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. స్థానికులు అప్రమత్తమై వెంటనే దొంగలను పట్టుకున్న తీరు పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం పోలీసులు స్థానికంగా విచారణ జరుపుతున్నారు. దొరికిన ఇద్దరు దొంగల వద్ద యువ తెల్లని పౌడర్లు ఇతర వస్తువులు కనిపించాయి వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## పోలీసు కమిషనర్‌కు ఘనంగా వీడ్కోలు

**సిద్దిపేట :** బదిలీపై వెళుతున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది గజమాలతో మరియు మెమొంటో శాలువతో పోలీస్ కమిషనర్ ను ఘనంగా సన్మానించారు. అధికారులు సిబ్బంది కమిషనర్ తో పని చేసిన 21 నెలల్లో వారి యొక్క అనుభూతిని ఆనందాన్ని వ్యక్తపరిచి పూలు చల్లుతూ వారి యొక్క అభిమానాన్ని తెలియపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ బి అనురాధ మాట్లాడుతూ. సిద్దిపేటలో పనిచేయడం ఒక గొప్ప అనుభూతి అని ఎప్పుడు కూడా మరువనని అన్నారు. అధికారులు సిబ్బంది సమిష్టిగా పనిచేసే ఎలాంటి సమస్యలు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. 21 నెలల పాటు తనతో సమన్వయంతో సమిష్టిగా ఒక టీమ్ వర్క్ గా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించారు.

# స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఎస్ ఇ సి సభ్యునిగా కొడవలూరు భక్తవత్సల రెడ్డి నియామకం

వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్):



మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఎస్ ఇ సి సభ్యునిగా గూడూరు నియోజకవర్గం వాకాడు మండలం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొడవలూరు భక్తవత్సల రెడ్డి నియమకం సందర్భంగా వాకాడు లోని నేదురుమల్లి నివాసంలో వాకాడు మండలం నాయకులు ఆత్మీయ అభినందన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైయస్సార్సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ని భక్తవత్సల రెడ్డి ని నాయకులు, ఘనంగా స్వాగతించారు. అనంతరం నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భక్తవత్సల రెడ్డి కి శాలువా కప్పి అభినందించారు. అనంతరం కేక్ కట్ కార్యక్రమమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొని నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి భక్తవత్సల రెడ్డి కి తినిపించారు మరియు నాయకులు కార్యకర్తలు భక్తవత్సల రెడ్డి కి తినిపించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో నమ్మకంతో భక్తవత్సల రెడ్డి ని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా బాధ్యతలు ఇవ్వడం పట్ల అభినందనలు తెలియజేస్తున్నానని అదే విధంగా పార్టీ కార్యకర్తలకు వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పార్టీ పట్టిష్టతకు కృషిచేసి ప్రతి ఒక్కరికి వైఎస్సార్సీపీలో సముచితస్థానం లభిస్తుందని తెలియజేశారు అనంతరం భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ లో సభ్యులుగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు మన మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసినందుకు వారి ఇద్దరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తల్లులు తమ బిడ్డల సంరక్షణ ఒక తపస్సుల చేయాలి

**అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి**

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు :(శుభోదయం న్యూస్)



తల్లులు తమ బిడ్డల సంరక్షణను ఒక తపస్సుల చేపట్టాలని అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి పిలుపునిచ్చారు సోమవారం దండుమిట్ట ప్రాంతంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా తల్లుల సమావేశంలో ఆమె మాట్లాడారు పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నామని ఆటపాటలతో పిల్లలకు చదువును బోధిస్తున్నామన్నారు తల్లులు కూడా వారి సంరక్షణ బాధ్యతను బాధ్యతగా చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భాను తదితరులు పాల్గొన్నారు

## మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి శ్రీను మాస్టర్ ను సన్మానించారు

దోర్నాల మండలం, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):



ప్రకాశం జిల్లా దోర్నాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు శ్రీ మండ్ల శ్రీనివాసులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకొన్న విషయం అందరికీ తెలిసిందే. నిన్న అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి శ్రీనివాసులు ను శాలువ పూలమాలాలతో తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్ ఎస్పీ నాగరాజు వీరారెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## కంచర్ల ఏసురత్నం మృతి బాధాకరం సిపిఐ నాయకులు తన్నీరు సింగరకొండ

బాపట్ల(శుభోదయం న్యూస్):



బాపట్ల టౌన్ కిరాణా అండ్ సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రటరీ కంచర్ల ఏసురత్నం తెల్లవారుజామున అనారోగ్యం తో మృతి చెందడం తో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కొండ ఏఐటీయూసీ నాయకులు తో కలసి ఆయన నివాసానికి వెళ్లి మృత దేహం పై సీపీఐ జెండా కప్పి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఐ పార్టీ కార్యకర్త గా, ఏఐటీయూసీ నాయకులు గా గత 23 సంవత్సరాల నుంచి అయన ఎనలేని సేవలు అందించారన్నారు.అనంతరం ఏసురత్నం కుటుంభం సభ్యులు కి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో ది బాపట్ల టౌన్ కిరాణా అండ్ సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్తి రెడ్డి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు పమిడిబోయినా రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ముత్తి రెడ్డి నాగేశ్వరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బాసి పైడయ్య, మామిడిబత్తుల అశోక్, ముఠా యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## గుంతకల్ కు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆశ అడిగాశగా మిగిలిపోతుందా?

గుంతకల్లు, ప్రతినిధి పల్లెరామాంజనేయులు (శుభోదయం న్యూస్):




గుంతకల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఒక కలగా మిగిలిపోతుంది ఏమో ట్రాఫిక్ సమస్యతో పట్టణ వాసులు పడుతున్న బాధ అంతా ఇంత కాదు సాయంత్ర వేళల్లో ట్రాఫిక్ సమస్య పెద్ద సమస్యగా మారింది రెండు లక్షలు పైనే జనాభా ఉన్న గుంతకల్లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అవసరం ఎంత ఉంది జనాభా పెరిగిపోయింది వాహనాలు కూడా పెరిగిపోయాయి ఆటోలు ద్విచక్ర వాహనాలు పెద్ద ఎత్తున ప్రజల వద్ద ఉండడంతో ట్రాఫిక్ సమస్య జటలంగా మారింది గత 20 సంవత్సరాల క్రితం ఇంత పెద్ద ట్రాఫిక్ సమస్య తాము చూడలేదని కొద్దిగా వయసు మళ్ళిన వాళ్ళ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు గుంతకల్ నియోజకవర్గం అయినప్పటి నుంచి గుంతకల్ ప్రజలు ఎంతో ఆశగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం ఎదురుచూస్తున్నారు ఆశలన్నీ అడియాసలు గా మిగిలిపోతున్నాయి ముఖ్యంగా మెయిన్ రోడ్డు 60 ఫీట్ రోడ్డు స్టేషన్ రోడ్డు కసాపురం రోడ్డులో ట్రాఫిక్ సమస్య చాలా విపరీతంగా ఉంది కసాపురం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కావడంతో శనివారం మంగళవారాల్లో కర్నూలు బళ్లారి రెండు జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శనానికి వస్తున్నారు. ఇక్కడ రైల్వే బ్రిడ్జి ఉండడంతో ఒక్క సారిగా ట్రాఫిక్ జామ్ అయిపోయిందంటే రెండు మూడు గంటల వరకు ప్రజల ట్రాఫిక్ ఇరుక్కు పోతున్నారు ఇది గ్రహించిన పోలీసు ఉన్నతాధికారులు రైల్వే బ్రిడ్జి వద్ద ఓ కానిస్టేబుల్ ను ప్రతిరోజు విధులు నిర్వర్తించేలా చేశారు స్టేషన్ రోడ్ లో అయితే కొత్త కాంప్లెక్స్ నిర్మాణమై ఉండడంతో నూతన వస్త్రాల భవనాలు ఏర్పడడంతో విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఎక్కువైపోవడం పోతుంది కనీసం పోలీసులు అక్కడక్కడ ట్రాఫిక్ లో ఉండకుండా పోతున్నారు పోలీసు ఉన్నతాధికారులు ప్రధాన కూడలి వద్ద పోలీసులనుంచితే ట్రాఫిక్ సమస్య కొంతమేరకు పరిష్కారం అయ్యే సూచనలు ఉన్నాయి

## ప్రజా సమస్యల పరిష్కరించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలి.జిల్లా ఎస్పీ

**బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్**

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



ప్రజా సమస్యల పరిష్కారించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 64 మంది అర్జీ దారులు వారి సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఎస్పీ వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అర్జీలను చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల నుండి భూవివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు ఇతర పలు సమస్యలపై వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా పోలీస్ అధికారులను హెచ్చరించారు. అర్జీలను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం కాటూరు ప్రసాద్ రెడ్డి

వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ వీసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):



తిరుపతిజిల్లా బాలాయపల్లి మండల గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా ఉచిత వైద్య సేవలను మన్నూరు గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు అందించే లక్ష్యంతో బాలాయపల్లి మండల వైసీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాటూరు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మన్నూరు గ్రామం లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం,అజాగ్రత్తగా వ్యవహరిస్తారని వారికి అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్ల తెలిపారు.ఈ శిబిరంలో ప్రజలకు,వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం నారాయణ హాస్పిటల్ వారు ఉచితంగా వాహనం ద్వారా హాస్పిటల్ కు తీసుకువెళ్లి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి పూర్తిగా ఉచితంగా చికిత్స అందిస్తున్నారని ఈ సందర్భంగా డాక్టర్లు కృష్ణ ప్రియా, శివ సింహాద్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ ఏ.శ్రీధర్ రావు, హాస్పిటల్స్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగోవింద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నాగార్జున రెడ్డి.

బద్వేల్ నియోజకవర్గం,శివారెడ్డి(శుభోదయం న్యూస్):



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి "సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్" మెంబర్"గా నియమితులైన సందర్భంగా పోరుమామిళ్ల వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మాజీ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి మరియు వైయస్సార్ కడప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సింగమాల వెంకటేశ్వర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్సీ ని , పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సత్కరించారు. వారితో పాటు జిల్లా మాజీ సింగల్ విండో చైర్మన్ వెంగల్ రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, వెంకటయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 179వ వర్ధంతి సందర్భంగా వడ్డెర సంఘం ఘన నివాళులు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):



స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 179వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని వడ్డెర కాలనీలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న రేనాటి ప్రాంతానికి చెందిన మహనీయ స్వాతంత్ర సమరయోధుడని బ్రిటిష్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి పోరాడి 1846 అక్టోబర్ 6న జగన్నాథ కొండ యుద్ధంలో వీరమరణం పొందారని పేర్కొన్నారు. ఆయన త్యాగం దేశ స్వాతంత్ర ఉద్యమానికి పునాది వేసిందని, ఓబన్నలాంటి వీరుల స్ఫూర్తితోనే తరువాత మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి నాయకులు స్వాతంత్ర సమరాన్ని ముందుకు నడిపారని గుర్తు చేశారు.అదే సమయంలో వడ్డెర వృత్తిదారుల సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రానైట్, కంకర, ఇసుక, మైనింగ్ క్వారీలపై వడ్డెరలకు పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టి వడ్డెర్ల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, వడ్డెర కార్పొరేషన్‌కు రూ.1500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు.చేతివృత్తులు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని, వాటిని కొనసాగించే వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించాలన్నారు. ప్రతి చేతివృత్తిదారునికి 50 సంవత్సరాల వయసులో పెన్షన్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు నారాయణమ్మ, వెంకటసుబ్బమ్మ, నాగమణి, నర్సమ్మ, బాలయ్య, వెంకటేశు, వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ గోల్డ్ లోనో మోసపోయాం మాకు న్యాయం చేయండి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడిలొ కనకదుర్గ గోల్డ్ లోన్ లో మోసపోయిన బాధితులు రోడ్డుపై ధర్నా చేస్తున్న వైనం దొంగతనం జరిగి నెల రోజులు జరిగిన మాకు న్యాయం చేయాలి అంటూ రోడ్ ఎక్కినా బాధితులు అధికారులు కనీసం సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు ఆవేదన వ్యక్తం చేస్తు రోడ్ పైన కూర్చొని ధర్నా చేస్తున్న బాధితులు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని మా బంగారం మాకు ఇప్పించగలరని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు

## శ్రీ గంగానమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా సోమవారం పెదవేగి మండలం రాయన్నపాలెం లో గంగానమ్మ, పోతురాజు స్వామి, నాగేంద్ర స్వామి వార్ల విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం మరియు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో జరిగిన శ్రీ గంగానమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ రెండు ఆలయాల నిర్మాణానికి కృషిచేసిన కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలకు అభినందనలు తెలియజేస్తున్నానని, అలాగే గంగానమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలియజేశారు. ఆలయంలోని అమ్మవార్లకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను కమిటీ సభ్యులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల యాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ గా నియమితులైన రవికుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్ ):



సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకర మహోత్సవ వేడుకకు హాజరైన చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ హరిత బెర్మ్ పార్క్, భవానీపురం, విజయవాడ లొ జరుగుతున్న ఈ వేడుక సందర్భంగా సభా వేదిక వద్ద శాసనసభ్యులు రోషన్ కుమార్ కి ఘన స్వాగతం లభించింది,శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తో పాటు మాజీ మంత్రి కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు రాష్ట్ర ఆప్కాబ్ చైర్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణ పశ్చిమగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ము ముళ్ళపూడి భాపీరాజు పాల్గొన్నారు. శాసనసభ్యుల వారి తో పాటు నియోజవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ప్రముఖులు ఈ ప్రమాణ స్వీకార వేడుకలు పాల్గొని మందలపు రవి కుమార్ కి శుభాకాంక్షలు అందజేశారు

## శ్రీ సురక్ష ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేసిన దాసిభూషణం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆకలితో ఉన్న పేదలకు,వృద్ధులకు తనవంతు సహాయంగా శ్రీ సురక్ష ట్రస్ట్ తరపున పేదలకు తన వంతు సహాయం అందిస్తానని ట్రస్ట్ అధ్యక్షుడు,కామవరపుకోట మండల ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ దాసి.భూషణం అన్నారు.ఆదివారం ఆయన తల్లి దాసి.సుబ్బమ్మ 64వ జయంతి సందర్భంగా కామవరపుకోటలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కామవరపు కోట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు అందజేశారు. అలాగే మండలం లోని పలు గ్రామంలోని 35 మంది వృద్ధులు,అనాథలకు ఆహారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింతగా అవసరంలో ఉన్న ఎక్కువ మందికి సహాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమలలో యు.లక్ష్మి నారాయణ,ఎస్ .వెంకన్న బాబు మరియు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల నిర్మాణాలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలి


గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):




ప్రభుత్వం వెంటనే వైద్య కళాశాల నిర్మాణాలను చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి సురేష్ డిమాండ్ చేశారు సోమవారం ఆర్డీవో కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు ఈ సందర్భంగా బి సురేష్ మాట్లాడుతూ పిపిపి పద్ధతిలో నిర్మాణాలను చేపట్టడానికి చేసుకునే ఒప్పందాలను ఉపసంహరించుకుంటూ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టడంకొరకుఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైయస్సార్సిపి ప్రభుత్వం 2019 నుండి 2024 వరకు రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను 8,500 కోట్ల రూపాయల బడ్జెట్తో నిర్మాణాలు చేపట్టడం జరిగినది. వీటిలో నంద్యాల పులివెందుల, ఏలూరు పాడేరు రాజమహేంద్రవరం మచిలీపట్నం ఈ ఆరు ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేసి క్లాసులను నిర్వహించడం జరుగుతున్నది. మిగిలిన 11 ప్రభుత్వం మెడికల్ కాలేజీలు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు లేవని సాకుతో 15 నెలలుగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఆగిపోవడం జరిగినది. సెప్టెంబర్ 10, 2025 తారీకున రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పులివెందల ఆదోని మార్కాపురం మదనపల్లి పెను కొండ పాలకొల్లు, అమలాపురం నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ఈ 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో పి పి పిపద్ధతి తో నిర్మిస్తూ వారికి 33 సంవత్సరాలు లీజ్ అగ్రిమెంట్ ఇస్తూ, మరో 33 సంవత్సరాలు రెన్యువల్ చేసుకోవడానికిఅవకాశాన్నిస్తూ తీర్మానం చేయడం జరిగినది. ప్రభుత్వ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలు వామపక్ష పార్టీలు,విద్యార్థి సంఘాలు రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరుగుతున్నది. ఇప్పటికే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణానికి దాదాపుగా 3000 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగినది. మిగిలిన 5000 నుండి 6000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి అయి దాదాపుగా 4,735 ప్రభుత్వ మెడికల్ సీట్లు వచ్చే పరిస్థితి ఉన్నది. పి పి పిపద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపడితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు రిజర్వేషన్ల అమలు కాకుండా తీవ్రంగా అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నది. గత వైయస్సార్సిపి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కంటే కూటమి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు అధికంగా ఉండడం దీనివలన ధనిక కుటుంబాలకు చెందిన పిల్లలే డాక్టర్లు అయ్యే పరిస్థితి ఉన్నది. పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్మాణాలు, ప్రభుత్వ హాస్పిటల్లో మెయింటెనెన్స్ చెయ్యలేక మరలా వివపి రాష్ట్రాలలో ప్రభుత్వానికి స్వాధీనం చేయడం జరిగినది.అనేక రాష్ట్రాలలో పి పి పి పద్ధతిలో నిర్మించే నిర్మాణాలను పూర్తిగా వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ,ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలను నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి తెలుపుతున్నాము .సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో పిపిపి పద్ధతిలో నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ వాటిని ఉపసంహరించుకొని ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలను నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కార్యాలయం గేట్ దగ్గర ధర్నా నిర్వహించి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ మాట్లాడడం జరిగినది. తర్వాత ఆర్డిఓ శ్రీనివాసులు కి మెమోరాండం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి , జిలాన్ రామాంజనేయులు ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రఘు రామకృష్ణ భాష విశ్వనాధ్ గోపి సురేంద్ర కృష్ణ రామంజి ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) నియోజవర్గం కార్యదర్శి ఆశాబి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు దోర్నాల విద్యార్థి ఎంపిక





దోర్నాల మండలం, రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ):

ప్రకాశం జిల్లా దోర్నాల మండలంపెద్ద దోర్నాల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9.వ. తరగతి చదువుతున్న భుమాని. నాగరాజు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి విలు విద్య పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి ఆర్చరీ ఛాంపియన్షిప్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి గారు మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ , హెచ్.రామా నాయక్ తెలిపారు. గత నెల (సెప్టెంబర్) 15.వ. తేదీన ఒంగోలు – హైస్కూల్ క్రీడా ప్రాంగణం నందు జిల్లా స్కూల్ గేమ్స్ అధ్యక్షులు సెక్రటరీ పర్యవేక్షణలో ఈ ఎంపిక కార్యక్రమం జరిగినది. రాష్ట్రస్థాయి వేదిక విలు విద్య ఛాంపియన్షిప్ పోటీలు ఈ నెల (అక్టోబర్ ) 10,11,12 తేదీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరునగరంలో జరుగుచున్న రాష్ట్ర స్థాయి ఆర్చరీ క్రీడా పోటీలకు ఎంపికైన బి. నాగరాజు ప్రాతినిధ్యం వహించనున్నారు. అభినందన వెల్లువ ఈ పాఠశాల నుండి బి.నాగ రాజు అను విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావటం పట్ల ఆనందోత్సాహాలు వ్యక్తంచేశారు. క్రీడాకారుల కృషి, శిక్షణ, పాఠశాల మద్దతు ఈ విజయానికి కారణంగా నిలిచాయి. అభినందన కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం – పి. శ్యామ్ ప్రసన్న తాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్ హెచ్. రామా నాయక్ జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎస్. అనసూయ దేవి, స్టాఫ్ సెక్రటరీ షేక్ రహమత్, టి. వెంకట శివ, షేక్ .అబ్దుల్ సలాం, డి. పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె. శిరీష రాణి, షేక్. మహబూబ్ బీ, ఎం.కె. మహాదేవి, కె. ఆవులయ్య, కె. ప్రసాద్ (ఆర్ట్), ఎం. అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయిబ్ రసూల్ (ఐ.టి), టి.నరేష్ (అగ్రికల్చర్), యం.కార్తీక్ (ఎలక్ట్రానిక్), ఉపాధ్యాయేతర సిబ్బంది బి. సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి. సౌమ్య జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి. చైర్మన్ షేక్.ఖాదర్ వలి తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ.. ప్రతిభను కనబరిచిన క్రీడాకారుడు బి. నాగ రాజు ను, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ ను పి.రామా నాయక్ ను, హెచ్.రామా నాయక్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు

# అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం డిమాండ్

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి ( శుభోదయం న్యూస్):



ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘాన్ని మరియు ఆ సంఘ సభ్యులైన చెక్క భజన గురువులు కందుల రవి కుమార్, గుడిమే సుదర్శన్, తలారి నరసింహులుపై సోషియల్ మీడియాలో అనుచిత పదజాలంతో దుర్భాసలాడిన బ్రహ్మంగారి మఠంకు చెందిన చిన్నపాటి కోలాటం గురువు చందుపై తగు చర్యలు తీసుకోవాలని పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు పిర్యాదు చేశారు. చందు అనే కోలాటం గురువు తమ వ్యక్తిగత మరియు తమ సంఘం యొక్క ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ఫేక్ సంస్థ అని సోషియల్ మీడియాలో పోస్ట్ చేశారని అతనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు కందుల రవి కుమార్, ఉపాధ్యక్షులు గుడిమె సుదర్శన్, తలారి నరసింహులు తెలిపారు. కావున పై అధికారులు తగు ప్రభుత్వపరంగాచర్యలు తీసుకొని మాకు న్యాయం చేయవలసిందిగా తెలియపరుస్తున్నాము. రాబోయే కాలంలో మాకు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని విధాల అతనిపై కఠినమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేకూర్చే లాగా చేస్తారని మీకు విన్నవించుకుంటున్నాము.

# జిల్లాలో ఆర్డిటి సేవలను పునరుద్ధరించాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష**

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):

జిల్లాలో ఆర్డిటి సేవలు కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు సోమవారం సిపిఐ కార్యక్రమం ఆయన విలేకరులతో మాట్లాడుతూ

అక్టోబర్ 10వ తేదీ నుండి సామూహిక దీక్షలు 18న పెద్ద ఎత్తున ప్రజ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్ పిలసీపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్ గారు మాట్లాడుతూ. రాయలసీమకు ప్రత్యేకిం చి అనంతపురంకి ఆర్డిటి ఒక అపన్నహస్తం. దాదాపు సమాంతర ప్రభుత్వ సేవలు ఆర్డిటి అందించింది. ఈ దేశంలో జై సల్మీర్ తర్వాత ఎడారికరణ చెందుతోన్న ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో ఇప్పుడు పచ్చని ఉద్యానవన పంటలను పండుతున్నాయి అన్న, అక్కడ జీవితాల్లో వెలుగులు ఉన్నాయ అన్న దానికి మూల కారణం ఆర్డిటి సంస్థ అదేవిధంగా రోడ్డుమీద వికలాంగులు ట్రైసైకిల్లో కదులుతున్నడంటే దాని వెనకాల ఆర్డిటి అనే మూడు అక్షరాళ్లుంటాయి. ప్రతి పల్లెల్లో ఊరి మధ్యలో అతని విగ్రహం ఉంది. ఎందుకంటే త్వరగా భద్రా నది వరదల్లో మొత్తం ఊరంతా కొట్టుకుపోగా 386 ఇల్లు కట్టించి ఏకంగా కొత్త గ్రామాన్ని నిర్మించాడు. అదేవిధంగా ఎక్కడెక్కడ నుండో అందులు, చెవిటి, మూగ పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలుకు అనాధలు, పేదలు,కింద కులాలకు ఆర్డిటి ఒక గొప్ప ఆసరా గా ఉన్నది. చదువు, కుదరకపోతే ఆటల కోసం అక్కడ నిర్మించిన క్రీడా ప్రాంగణం ఈ దేశంలో (ఏ ఎన్ జీవో )నిర్మించలేనటి





మౌలిక సదుపాయలతో నిర్మించబడింది.వేలాది మంది స్త్రీలకు స్వయం ఉపాధి కోసం శిక్షణలు అందిస్తుంది. అదేవిధంగా పల్లెల్లో రోడ్లు త్రాగునీరు, వీధి దీపాల కోసం ప్రజలు ప్రభుత్వం వైపు కన్నా ఆర్డిటి వైపే చూడడం అక్కడ అనంతపురం పరిస్థితి. కావున ఎన్డీఏ కూటమే ప్రభుత్వం విదేశాల నుండి వచ్చేటువంటి నిధులను నిలిపివేయడం జరిగింది. దీనివల్ల ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలి గే అవకాశం ఉంది. కావున )ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్టను వెంటనే పునరుద్దరించాలి. ఏదైతే పెండింగ్లో ఉన్నటువంటి విదేశీ విరాళాలను అనుమతించి ఆర్డీటీకి సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయిన ఎలాంటి ఫలితం లేకుండా పోయినది.ఇప్పటికే సంవత్సరం గడిచినది. ఆర్డిటి నిర్వహిస్తున్న హాస్పిటల్స్ మూసివేసే పరిస్థితి దాపురించినది. ప్రతి ఏడాది మెరిట్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కార్పొరేట్ చదువులకు ఆర్డిటి నిధుల కొరత వల్ల స్వస్తి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల చేపట్టే ప్రజాహిత కార్యక్రమాలను నిలిపివేసే రూ అన్నారు

# చట్టాలు పట్ల అవగాహన కలిగి ఉండాలి
# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం లోనే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న హుస్సేన్ నాయక్ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జటోతు హుస్సేన్ నాయక్ అన్నారు పోలవరం నియోజకవర్గంలోని మన్యం ప్రాంతాలలో పలు గ్రామాలు పర్యటనకు వచ్చిన ఆయన కొయ్యలగూడెంలోని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని గుర్తు చేశారు తమ కమిషన్కు ఫిర్యాదు అందిన వెంటనే విచారణ చేపడతామని ఆయన తెలియజేశారు దేశంలోని మొట్టమొదటిసారిగా గిరిజన మహిళను రాష్ట్రపతి గా నియమించిన ఘనత భారతదేశానికే దక్కుతుందన్నారు ప్రపంచ దేశాలలో అగ్రగామిగా భారత దేశం నిలుస్తుందని అందుకు ఉదాహరణ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న చంచలన నిర్ణయాలేనని ఇప్పటికే అగ్రరాజ్యాల సరసన భారతదేశం నిలిచి తన ఖ్యాతిని చాటుకుంది అని ఐక్యరాజ్యసమితిలో చోటు సంపాదించుకోవడం మరువలేని ఘట్టం అని 193 దేశాలలో 146 దేశాలు భారత్ కి జై కొట్టడం అంటే అది సర్వసాధారణం కాదని గుర్తు చేశారు దాని అంతటికీ కారణం ప్రధాని మోదీ చూపుతున్న చొరవేనని హుస్సేన్ నాయక్ అన్నారు శత్రుదేశాలు భారత్ వైపు చూడాలంటే



వణుకు పుడుతుందని శత్రు దేశాలు సైతం భారత్ కు జై కొడుతున్నాయని ఆయన అన్నారు రానున్న రోజుల్లో ప్రపంచ దేశాలలోని అగ్రగామిగా భారతదేశం నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు జీఎస్టీ సవరణ వలన అనేకమంది పేదలకు మేలు చేకూరిందని గుర్తు చేశారు ఏ ప్రాంతంలో సమస్య కమిషన్ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారం చూపే దిశగా చర్యలు ఉంటాయని జాప్యం జరిగే ప్రసక్తే లేదని ఆయన అన్నారు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోల్లిన నిర్మల కిషోర్ మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ ఆర్ ఆర్ బి సుభద్ర దేవి భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ ప్రధాన కార్యదర్శి నగరపాటి సత్యనారాయణ వీరవరపు నివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిటికిన రమేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మరియు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోడేపల్లి నాగు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల పోలవరం నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ కొయ్యలగూడెం మండల అధ్యక్షులు గోలిశెట్టి వాసు వెంకటేశ్వరరావు బాలం నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరేటి ఏసుబాబు విస్సాకోటి మంజునాథ్ జనసేన మండల శాఖ అధ్యక్షులు తోట వీర వెంకట సత్యనారాయణ రవి కొయ్యలగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్ జనసేన పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ నక్క బాబి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గంటా శ్రీని వాసు రావు నర్సాపురం మండల అధ్యక్షులు వినయ్ బాలం నరేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతన్న కు తోడుగా కూటమి ప్రభుత్వం





**చేతికొచ్చిన పంట వందల ఎకరాలు నేలపాలు కావడం బాధాకరం**

సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):

మండల పరిధిలోని గ్రామాలలో భారీ ఈదురు గాలులకు నష్ట పోయిన ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం సిద్ధవటం మండలం నందు లింగంపల్లి, కడపయపల్లి, మంగంపల్లి, ఎస్ రాజంపేట, వంతాటపల్లి గ్రామాలలో గాలి వానలకు దెబ్బతిన్న రైతుల పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి గాలివాన బీభత్సంతో దెబ్బతిన్న పంటలను చూస్తుంటే చాలా బాధగా ఉందని, ప్రతి రైతుకు పంట చేతికొచ్చే దశలో ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలా జరగడం బాధగా ఉంటుందని, కానీ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా అధికారులకు పలు సూచనలు చేసి నష్టపోయిన ప్రతి ఒక్క రైతును గుర్తించి ఎంత మేర నష్టం జరిగిందో అంచనా వేయాలని సూచించారు. వర్షాల వల్ల పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదిని ఆనుకుని ఉన్న భూములు కోతకు గురవడంతో రైతులు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తికి తెలియజేయడంతో ఆ భూములను పరిశీలించి ఆ భూములు కోతకు గురవకుండా వాటికి ప్రత్యామ్నాయం ఆలోచించి వాటికి తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిద్ధవటం మండల అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, రైతులు, ప్రజలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## కొయ్యలగూడెం మండల అభివృద్ధికి మరో ముందడుగు

**షాపింగ్ కాంప్లెక్స్, ఫైర్ స్టేషన్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సంబంధిత శాఖ మంత్రుల ఆధ్వర్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మండల కేంద్రంలో షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఫైర్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన అప్రూవల్ ఆర్డర్స్ ను పంపిణీ చేసినట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వం వేగంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తోందని ఆయన అన్నారు.మండల ప్రజలకు మరిన్ని అభివృద్ధి పథకాలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రతి హామీని నెరవేర్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు.

## సమాచార హక్కు చట్టం మీద అవగాహన సదస్సు.

**జిల్లా ప్రాజెక్టు మేనేజర్,**

సిద్ధవటం మండలం, విలేఖరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):




జిల్లా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్శ్రీ ఎస్. వి.ప్రవీణ్ కుమార్, తెలిపారు.జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, ప్రకృతి వ్యవసాయ విభాగం, రైతు సాధికార సంస్థ వారి ఆధ్వర్యం లో జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పై 2005 మీద ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశం తో గ్రామస్థాయిలో రైతులు అందరికీ ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన కల్పించాలి అలాగే రైతుల అందరికి పంటలకు సరిపడా సరైన సమయంలో కషాయాలు మరియు ఇన్పుట్స్ అందుబాటులో ఉండేలా జీవ వనరుల ఉత్పత్తి కేంద్రం విధి విధానాలు మరియు లక్ష్యాలు గురించి క్యాడర్స్ కి పూర్తిగా అవగాహన కల్పించడం. జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ యాజమాన్య కార్యాలయం అధికారి అడిషనల్ డిపిఎం, జీవ వనరుల ఉత్పత్తి కేంద్ర యజమానులు పాల్గొనడం జరిగింది.

## సుప్రీంకోర్టు జడ్జి కి ఘణ స్వాగతం.


సిద్ధవటం మండలం విలేఖరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



బెంగుళూరులోని పలు కార్యక్రమాలకు విచ్చేసిన సుప్రీంకోర్టు జడ్జి గౌరవ శ్రీ గోపాల్ గౌడ గారిని హెలిఫ్యాడ్ వద్ద రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ కలిసి ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రాళ్ళపాడు జాలాశయం లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

లింగసముద్రం, కె సురేష్(శుభోదయం న్యూస్ ):



లింగసముద్రం మండలం రాళ్లపాడు జాలాశయం లో గుర్తుతెలియని మృతదేహం ను లింగసముద్రం ఎస్ ఐ నారా యణ మరియు వారి సిబ్బంది తో కలసి బయటికి తీసి పరిశీ లించారు. మృతదేహం మగ మనిషిగా గుర్తించి మృతదేహం వయసు 40 నుండి 50 సంవత్సరాలు ఉంటాయని మృతుడు వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ డా.వి. వినోద్ కుమార్**

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):


సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు.మండల స్థాయిలో పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నూరు శాతం నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. వి వినోద్ కుమార్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చే సమస్యలను అధికారులకు ఈ ఆఫీస్ ద్వారా పంపడం జరుగుతుందని, వారు ఆ సమస్యకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరించాలని, సంబంధిత ఫోటోలను, వీడియోలను ఈ ఆఫీస్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కాల్ సెంటర్లో (1100) నమోదైన అర్జీల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలను పరిష్కారంలో అధికారులు వేగంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లాలో గిరిజనులకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వారి కోసం ప్రత్యేకమైన గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని, ఆ సమస్యలను గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మరియు ఇన్చార్జి పి డి డి ఆర్ డి ఏ సమన్వయం చేసుకొని గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. గ్రామ, సచివాలయ పరిధిలో సమావేశాలు ఏర్పాటుకు షెడ్యూల్ తయారు చేయాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ట్రాక్టర్ ర్యాలీ, మేళాలు, వస్తువుల ప్రదర్శన, ఎంఎస్ఎమ్ఈ యూనిట్లు, ఒక జిల్లా ఒక ఉత్పత్తి, సెలూన్లు,యోగ సెంటర్ల లో ధరల వివరాలను ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులలో ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయిలో వస్తు ఉత్పత్తుల, ధరలపై ఎగ్జిబిషన్ ఏర్పాటుకు షెడ్యూల్ తయారు చేయాలన్నారు. జిల్లా, మండల స్థాయిలో డిస్ట్రిబ్యూటర్ల కు జిఎస్టి పై సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలోనూ, కళాశాలలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డిబేట్లు, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలన్నారు. సోషల్, ఎకనామిక్స్ పై 40 నిమిషాల నిడివి గల వీడియోలను తయారు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ప్రదర్శించాలని ఆయన తెలిపారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా రోజువారి నిర్దేశిత ప్రచార కార్యక్రమాలను నిర్వహించి వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అద్దంకి నియోజకవర్గం లోని ఏడు సబ్ స్టేషన్ పరిధిలో పీఎం కుసుమ పథకమునకు భూ సేకరణ సంబంధించి రైతులతో బుధవారం నాటికి అగ్రిమెంట్లు పూర్తిచేసుకుని శనివారం పనులు మొదలు పెట్టాలని వాటికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.వి. వినోద్ కుమార్ ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, ఇంచార్జ్ పిడి డిఆర్డిఏ లవన్న, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద దోర్నాలలో పాస్టర్లకు ఘన సన్మానం

దోర్నాల మండలం, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం బాగా పాలన చేయు పెద్దలు మరియు దేవుని సువార్తను విశేషంగా బోధించు వారు సన్మానానికి అర్హులని పలువురు క్రిస్టియన్ ఇవాంజెలిస్ట్ పాస్టర్లు ప్రబోధించారు. పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాస్ అధ్యక్షతన ఎర్రగొండపాలెం మండలం పాస్టర్ల కన్వీనర్ అబ్రహామును, దోర్నాల మండలం పాస్టర్ల కన్వీనర్ బొప్పూరి ప్రభుదాస్ ను, కార్యదర్శి యోహాన్ ను, మరియు తదితరుల పాస్టర్లను, సంఘం కమిటీని ఘనంగా సన్మానించారు. పాస్టర్ల నెలసరి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమాజంలో ప్రతి వ్యవస్థను నిలబెట్టేది నాయకత్వం. దేవునివాక్యం, బోధించి విశ్వాసులను మందిరానికి నడిపించు వారు సన్మానానికి అర్హులని బైబిల్ స్పష్టం చేస్తుందని పలువురు పాస్టర్లు ప్రబోధించారు. అయితే విశ్వాసుల బలహీనతలను ఆసరగా చేసుకుని తమ స్వలాభం కోసం పాస్టర్లు కల్పిత కథలు చెప్పి పరిశుద్ధ గ్రంథములోని లేఖనాలను వక్రీకరించి దుర్లాభానికి బోధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కవర్లో డబ్బులు పెట్టి తీసుకొని రండి అని, పొట్టేలు బియ్యము తీసుకొని రండి అని భక్తి పేరుతో విశ్వాసులను దారి మళ్లించకూడదని హితవు పలికారు. మీ బట్టే కదా నా నామము అన్యుల మధ్య దూషించబడుతుందనే ఏసుక్రీస్తు చెప్పిన బోధన లేఖనాన్ని గుర్తు చేశారు. ఎవరు బోధించిన విశ్వాసులలో ఆధ్యాత్మికత పెంచాలి తప్ప తమ ఆదాయాల కోసం బోధించకూడదని హితవు పలికారు. ఈ సదస్సులో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్ల సంఘం అధ్యక్షుడు చేదూరి లక్ష్మయ్య, గౌరవాధ్యక్షుడు బరిగెల దేవయ్య, ఎర్రగొండపాలెం మండల గౌరవాధ్యక్షుడు మంద ప్రభాకర్ రావు, ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ అబ్రహాము, దోర్నాల మండల కన్వీనర్ బొప్పూరి ప్రభుదాస్, కార్యదర్శి డి యోహాన్ దోర్నాల మండలం పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు



# అన్నదానం చేసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు





శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):

ముప్పైవ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు శ్రీ అర్ధనారీశ్వర స్వామి వారి ఆలయంలో ఈశ్వరునికి అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన సతీమణి శ్రీవాణి రెడ్డి ఆడవారికి సారె పంపిణీ చేశారు. వైయస్సార్సీపి పార్టీ అభిమానులు, కార్యకర్తల మధ్య పండగ వాతావరణంలా ఆలయ ప్రాంగణం అంతా కిటకిటలాడిపోయింది. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు పేదలకు దంపతులు తమ చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వివాహ మహోత్సవ వేడుకలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు మాజీ ఎమ్మెల్యే దంపతులకు పూల దండలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాజీ శాసన సభ్యులు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, పగడాల రాజు, కోవి చంద్రయ్య నాయుడు,రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, మున్నా రాయల్, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, రామచంద్ర రెడ్డి,కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్,శివ కుమార్ యాదవ్,పంతులు, పసల సురేష్, పులి రామచంద్ర,మధు రెడ్డి,ముని కృష్ణ రెడ్డి, ముని రెడ్డి,కోలూరు హరి నాయుడు,లీలా,సెన్నీర్ కుప్పం శేఖర్,పత్తిమని, ఫజల్, మొగరాల గణేష్, ఆశ కిరణ్ పెరుమాళ్ చౌదరి ప్రసాద్ అప్పిని సుధాకర్ ముద్దుమూడి రవి తుకివాకం ముని,బాబు, వెంకటేశ్వర్లు నాయుడు, బావాజీ జై కృష్ణారెడ్డి, సతీష్ యాకూబ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు. బస్సుల రద్దీతో ఇబ్బందులు,

సిద్ధవటం మండలం, విలేఖరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



ప్రయాణికులుకడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట గ్రామంలో ప్రయాణికులు ఫుల్/ బస్సులు నిల్ /ఆర్టీసీ బస్సులు కోసం భాకరాపేట నుండి తిరుపతి పోవడానికి/ భాకరాపేట నుండి బద్వేల్ కి రావడానికి ఎదురుచూస్తున్న ప్రయాణికులు ప్రతి బస్సు ప్రయాణికులతో రద్దీగా ఉండడంతో ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

## నూతన చెక్ పోస్టులను ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



నూతన చెక్ పోస్ట్ లను ప్రారంభిస్తున్న బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

## జర్నలిస్టులను సన్మానించిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు సురేష్ బాబు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారి మఠం మండలానికి చెందిన జర్నలిస్టులను శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు వారి కమిటీ తరపున సోమవారం ఘనంగా సన్మానించారు.శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ప్రతిరోజు స్థానిక విలేకరులు ఇక్కడ జరిగే కార్యక్రమాలను వారి పత్రికల ద్వారా ప్రచురించి పాఠకులకు తెలియపరచడం జరిగిందని,దీనికి కృతజ్ఞతగా దేవస్థానం కమిటీ తరపున శాలువా వేసి ఈ చిన్న సత్కారం చేయడం జరిగిందని అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు తెలియజేశారు.ఈ సందర్భంగా విలేకరులందరికీ కమిటీ తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ముచ్చర్ల శేషయ్య,పబ్బతి నాగేశ్వరరావు అలాగే దేవస్థానం అర్చకులు రంగసముద్రం మధుసూదన శర్మ తదితరులు హాజరయ్యారు.

## ఐసీసీ ఎస్టీడబ్ల్యూఈ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీగా బుక్కే -విజయ్ కుమార్ నాయక్

పోలవరంప్రతినిధి(శుభోదయం న్యూస్):



వ్యాపారవేత్త బుక్కే విజయ్ కుమార్ నాయక్ ఐసీసీఎస్టీడబ్ల్యూఈ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీగా నియామితులయ్యారు. పోలవరంలోని చేగొండపల్లి కి చెందిన వ్యాపారవేత్త బుక్కే విజయ్ కుమార్ నాయక్ ని ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఫర్ ఎస్సీ, ఎస్ టి, ఉమెన్ ఎంటర్ప్రెనేర్స్ ఫర్ ఆంధ్ర ప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి జనరల్ సెక్రెటరీగా సౌత్ ఇండియన్ కోఆర్డినేటర్ ఆదినారాయణ ఇటీవల నియమించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా, ఈ బాధ్యతను తనకు అప్పజెప్పినందుకు విజయ్ కుమార్ సౌత్ ఇండియా కమిటీ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్లోని ఎస్టీ, ఎస్సీ మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి నా వంతు సహాయ సహకారాలు ఎస్టీ, ఎస్సీ మహిళలల ఎదుగుదలకు కృషి చేస్తానని బుక్కే విజయ్ కుమార్ నాయక్ తెలియజేశారు.



# బ్లాక్ డ్రెస్సులో జాన్వీ కపూర్ గ్లామర్ షో

ముంబై: జాన్వీ కపూర్  తన ఫ్యాషన్ లుక్స్‌తో స్టన్ చేస్తోంది. జాన్ గల్లియానో బ్లాక్ కలర్ డ్రెస్సులో జిగేల్మంది ఆ బ్యూటీ. 1986 ఫాలన్ ఏంజిల్స్ కలెక్షన్‌కు చెందిన డ్రెస్సింగ్‌ను జాన్వీ ధరించింది. ఫ్రాన్స్ ఉద్యమ కాలంతో 1986 కలెక్షన్‌కు లింకు ఉన్నది. ప్రాచీన గ్రీకు, రోమన్స్‌కు చెందిన సాధారణ స్టయిల్‌లో డ్రెస్సు ఉంటుంది. గల్లియానో డిజైన్‌లో చాలా లైటర్ ఫ్యాబ్రిక్స్ ఉంటాయి. బ్లాక్ చార్‌కోల్ షేడ్‌లో ఉన్న సీజర్ ప్లీట్ డ్రెస్సును జాన్వీ వేసుకున్నది. ఆ ఔట్‌ఫిట్‌కు స్కాలోప్ నెక్‌లైన్ ఉంది. లాంగ్ స్లీవ్స్, కర్వ్ పౌచ్ ప్యాకెట్లు కూడా ఉన్నాయి. ఇక షర్ట్‌కు కూడా క్రాసోవర్ సీజర్ కట్టింగ్‌తో డిజైన్ ఉంది. రియా కపూర్ ఈ డ్రెస్సును స్టయిల్ చేసింది. ఈ ఔట్‌ఫిట్‌కు తగినట్లు హై హీల్స్ వేసుకుంది జాన్వీ. క్లచ్ అండ్ డార్క్ సన్‌గ్లాసెస్ కూడా పెట్టుకుంది ఆ క్యూటీ.



# మాస్ ఇమేజ్ కోసం ట్రై చేస్తున్న నాగ శౌర్య

## టీజర్‌తో పెరిగిన అంచనాలు

టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. టీజర్ నిడివి తక్కువగా ఉన్నా అందులో చూపించిన విజువల్స్, డైలాగ్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. "బ్యాడ్ బాయ్ అనుకుంటే.. స్మార్ట్ బాయ్ లా ఉన్నావ్!" అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో నాగశౌర్య ఎనర్జిటిక్ మాస్ అవతారాన్ని ప్రదర్శించాడు. ఇప్పటి వరకు నాగశౌర్య చేసిన సాఫ్ట్ బాయ్ ఇమేజ్‌కు భిన్నంగా, ఈసారి యాక్షన్ మోడ్‌లో కనిపించనున్నాడు. టీజర్‌లో సాయి కుమార్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో, పూర్ణ సీరియస్ లుక్‌తో కనిపిస్తూ కథకు బలమైన బేక్‌డ్రాప్ ఉందని సూచిస్తున్నారు. ఈ మూవీ యాక్షన్, ఎమోషన్ మిక్స్‌తో వినోదాత్మకంగా ఉండబోతోందని టీజర్ చెప్పకనే చెబుతోంది.ప్రముఖ సంగీత దర్శకుడు హరీష్ జైరాజ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు కట్స్ టీజర్ టోన్‌ను మరింత షార్ప్‌గా మలిచాయి. ఈ చిత్రానికి రామ్ దేసిన దర్శకత్వం వహిస్తున్నారు. విధి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాణం జరుపుతున్న ఈ చిత్రం, ఆ బ్యానర్ నుంచి వస్తున్న తొలి సినిమా కావడం విశేషం. నాగశౌర్య ఈ సినిమా ద్వారా తన కెరీర్‌లో మరో మాస్ హిట్‌ను నమోదు చేయనున్నాడా? అనే విషయంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. టీజర్ చూస్తే మాత్రం మంచి మాస్, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న సినిమా అనిపిస్తోంది. 'బ్యాడ్ బాయ్ కార్తీక్' త్వరలో విడుదల కానుంది. మరి సినిమా ఎంత వరకు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో చూడాలి. చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్ ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ గా రూపొందిన ఈ చిత్రానికి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# నాలుగేళ్ల తర్వాత ఫీల్డ్‌లోకి దిగుతున్న రోషన్

టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం డైరెక్ట్ చేస్తున్న మూవీ 'ఛాంపియన్'  సుమారు నాలుగేళ్ల తర్వాత రోషన్ మళ్లీ వెండితెరపైకి రానున్నాడు. ఈ క్రమంలో ఛాంపియన్ విడుదల పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా  ఈ మూవీని నిర్మిస్తున్నాయి. స్పోర్ట్స్ నేపథ్యంలో ఈ సినిమాపై రోషన్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. సుమారు 50కి పైగా కథలను రిజెక్ట్ చేసి ఫైనల్‌గా ఈ స్టోరీని ఆయన ఎంపిక చేసుకున్నాడు. ఆపై ఈ చిత్రాన్ని స్వప్న దత్ నిర్మిస్తుండంతో అంచనాలు బాగానే ఉన్నాయి. పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కిన ఛాంపియన్ సినిమాను క్రిస్టమస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ?ప్రకటించారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ నెటిజన్లను కూడా మెప్పించింది. ఇందులో రోషన్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ కోసం రోషన్ మేకోవర్ చాలా కొత్తగా ఉండటంతో ఈసారి భారీ హిట్ కొడతాడని నెటిజన్లు కూడా అభిప్రాయం చెందుతున్నారు.



# 'కానిస్టేబుల్' సెన్సార్ పూర్తి.. స్పెషల్ సాంగ్ రిలీజ్



వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా నటించిన సినిమా 'కానిస్టేబుల్'. జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించారు. అక్టోబరు 10న సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే సెన్సార్ పూర్తయింది.  సర్టిఫికెట్ వచ్చింది. ఈ చిత్రం తన కెరీర్‌కు మరో మలుపు అవుతుందని హీరో వరుణ్ సందేశ్ చెప్పుకొచ్చాడు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ.. సెన్సార్ పూర్తి కావడం, ట్రైలర్ కి వస్తున్న స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. ఇందులోని ఓ మంచి ఐటమ్ సాంగ్‌ని దసరా సందర్భంగా విడుదల చేశాం. దానికి కూడా మంచి స్పందన రావడం ఆనందంగా ఉంది అని అన్నారు.

# 'కాంతార' దెబ్బతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించిన బిగ్ సినిమా




దసరా సందర్భంగా  విడుదలైన కాంతార సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటుతుంది. ఈ క్రమంలో బాలీవుడ్ థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. దీంతో  జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ హిందీ సినిమా 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' సరికొత్త ప్లాన్ వేసింది. కాంతారను తట్టుకునేందుకు మేకర్స్‌కు మరోదారి లేకపోవడంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంతారతో పోటీ తట్టుకోవడం కష్టమని భావించిన  'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి చిత్ర యూనిట్ ఇప్పుడు వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్ ప్రకటించింది. ఈ క్రమంలో నిర్మాతలు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ ద్వారా ప్రకటించారు. ప్రేమికులకు ఈ సీజన్‌లోన గొప్ప ఆఫర్ అంటూ తెలిపారు. టిక్కెట్లు బుక్ చేసేటప్పుడు వినియోగదారులు ఆఫర్‌ను పొందడానికి %బూఖుఖ% కోడ్‌ను ఉపయోగించాలని సూచించారు. సన్నీ సంస్కారి కి తులసి కుమారి చిత్రం కూడా అక్టోబర్ 2న విడుదలైంది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ. 30 నెట్ కలెక్షన్లు సాధించింది. కాంతార చిత్రానికి క్రేజ్ పెరగడంతో ఈ మూవీ కలెక్షన్స్‌పై ఎక్కువ ప్రభావం చూపింది. దీంతో వన్ ప్లస్ వన్ టికెట్ ఆఫర్‌ను ప్రకటించినట్లు తెలుస్తుంది.